పేదల గుండె చప్పుడు వైఎస్సార్


పామర్రులోని కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్


గుడ్లవల్లేరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆయన అభిమానులు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు.


వడ్లమన్నాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


వల్లూరుపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గవాస్కర్‌రాజు, కార్యకర్తలు


వీరంకిలాకులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్


కళ్లంవారిపాలెంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి

పామర్రు: చరిత్ర మరువని సంక్షేమ సారధి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంతో పాటు నాలుగు రోడ్ల కూడలి వద్ద, చాట్లవానిపురం, పాల సేకరణ కేంద్రం వద్ద , యలమర్రు రోడ్డు వద్ద ఉన్న, మార్కెట్ యార్డులోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చెదరని చిరునవ్వే ఆయుధంగా పేదల పక్షాన పోరాడిన యోధుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, రత్నకుమారి, మహేష్, ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, అప్పిరెడ్డి, ఎస్.సుబ్రహ్మణ్యం, రాజు, ఎం.సుబ్రహ్మణ్యం, బుల్లిబాబు, నాని, హుస్సేన్, సింహా, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండిపర్రులో

గ్రామంలోని మందిరంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి నివాళులర్పించారు. ఎంపీటీసీ తలారి మహేష్, నాయకులు సంజీవరెడ్డి, ఫణీంద్రరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, త్రినాథ్, కోటిరెడ్డి, భాస్కరరావు, కాంతారెడ్డి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం వాడవాడలా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు, మామిడికోళ్ల, అంగలూరు, శేరీ కల్వపూడి వడ్లమన్నాడులో వైఎస్సార్ విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ పెన్నేరు ప్రభాకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల ...బాబు, ... గోపి, ఎంపీటీసీ సభ్యులు మండా దిలీప్‌కుమార్, పెనుమాల పూర్ణ కవిత, సర్పంచ్‌లు మేడేపల్లి రవికుమార్, కోట్రప్రోలు నాగు, నాయకులు అడపా గోపాలకృష్ణ, కొత్తూరి లక్ష్మీనారాయణ, వీరంకి శివ, వర్రి



నందివాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పోగు బాలయ్య, వెంకటేశ్వరరావు, పెనుమాల రంగారావు, నాని, మిరియాల రాజేంద్రప్రసాద్, కొడాలి సుధాకర్ పాల్గొన్నారు.

కూచిపూడిలో..

కూచిపూడి(మొవ్వ): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మొవ్వ మండలం కోసూరు, పెదసనగల్లు, భట్లపెనుమర్రు, కూచిపూడి, మొవ్వ తదితర గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కూచిపూడిలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో ఎన్ని అవాంతరాలు ఎదురైనా కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఎంపీపీ కొండేటి ఇందిర, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, సమ్మెట ఆంజనేయులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 35వ వార్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు, అభిమానులు ఆయనకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకుడు తులిమిల్లి యెషయ్య, ఆర్.నీలాకాంత్, కె.ఆంజనేయ ప్రసాద్, అల్లం రామ్మోహనరావు, చిన నారాయణరెడ్డి, రజక్ బాషా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాజీ, విష్ణు, ఏలేటి విలియం జోషి, జగన్, శ్రీనివాసరావు, లీషా పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాము, మండల సచివాలయ కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కె.రంగారెడ్డి, కొండపల్లి కష్టారెడ్డి, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోటా నాగరాజు, సర్పంచ్ రత్నకుమారి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, నాయకులు నాగేశ్వరరావు, గొల్లపూడి చంద్రశేఖర్, చింతాడి నాగూర్, దుంపల శ్రీను, బొడ్డుపల్లి ఈశ్వర్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ

మొవ్వ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం పండ్లు, రొట్టెలను రోగులకు పంపిణీ చేశారు. సుమారు 80 మంది రోగులకు ఎంపీటీసీ సభ్యుడు దగాని బాబూజీ, నాయకులు దేవా భక్తునిరాము, దాసరి శ్రీనివాసరావు, కంభం దుర్గాప్రసాద్, అయ్యంకి జీవరత్నం, సీహెచ్ సుధాకర్ తదితరులు అందజేశారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరుతోపాటు వల్లూరుపాలెం, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, యాకమూరు, దేవరపల్లి తదితర గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తోట్లవల్లూరు మార్కెట్ సెంటర్, దళితవాడ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు పెనుమత్స రాధిక, నందేటి గంగాభవాని, బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రమేష్, రాము, నాయకులు శ్రీనివాసరావు, రాజేంద్ర, గవాస్కర్‌రాజు, పీఎస్ కోటేశ్వరరావు, చింతా రాజా, రూబెన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మొవ్వ పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం , వీరంకిలాకు, పమిడిముక్కల్లో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, ఎంపీపీ కాసాని వేద సుప్రజతో కలిసి పూలమాలేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, నాయకులు పాల్గొన్నారు. ఐనపూరులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడి సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించి కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, సర్పంచ్‌లు అప్పికట్ల ఆశాజ్యోతి, పుణుకొల్లు శివరామప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆల రమేష్, జాజుల చిన్నారి, జాజుల నాగరాజు, నాలి రాఘు, పల్లా అరవింద్, ఎలిసి డేవిడ్‌రాజు, చిగురుపాటి శ్రీధర్, నమా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ కలుషితం చేస్తే చర్యలు

కైకలూరు: ప్రజలకు తాగునీరు సరఫరా చేసే పంట కాలువను కలుషితం చేస్తే చర్యలు తీసుకుంటామని కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి హెచ్చరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ సోమవారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పంట కాలువల్లోకి కొందరు డ్రెయినేజీ పైపులను అమర్చారన్నారు. అటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయిస్తామన్నారు. గ్రామంలో సమస్యలను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పంచాయతీ పైపులైను స్థానంలో నూతన పైపులు ఏర్పాటు చేస్తామన్నారు. పంచాయతీ సిబ్బంది రవికుమార్, శ్యామలరావు, వార్డు సభ్యుడు గాలిబ్‌బాబు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ముదినేపల్లి రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి అంత్యక్రియలకు వైద్య విద్యార్థిని సోమవారం ఆర్థిక సాయమందించింది. మండలంలోని పెదకామనపూడికి చెందిన భూపతి గోవిందమ్మ ఊపిరితిత్తుల వ్యాధితో చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. ముదినేపల్లి వైద్యుడు మనోజ్ కుమార్తె, వైద్య విద్యార్థిని వైష్ణవి రూ.5 వేలను గోవిందమ్మ కుటుంబ సభ్యులకు అందజేసింది.

దోమల నివారణకు చర్యలు

ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి పంచాయతీలో దోమల నివారణకు సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ ఆధ్వర్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం ఫాగింగ్ యంత్రాలతో గ్రామంలో దోమల నివారణ మందును పిచికారీ చేశారు.

ఎరువుల దుకాణాలపై విజిలన్స్ దాడులు

ముదినేపల్లి రూరల్: మండలంలోని ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ అధికారులు సోమవారం దాడులు చేశారు. ఈ సందర్భంగా రూ.28.3 లక్షల విలువ గల ఎరువులు, పురుగుమందులు సీజ్ చేశారు. విజిలెన్స్ సీఐ యూజే విల్సన్, భీమునిపట్నం ఏడీఏ బి.విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు ముదినేపల్లి, శ్రీహరిపురం, సింగరాయపాలెం, తదితర గ్రామాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. స్టాక్ రిజిష్టర్, బిల్ పుస్తకాలు సక్రమంగా లేని కారణంగా రూ.22.6 లక్షల విలువ గల 186.51 టన్నుల ఎరువులను, రూ.5.97 లక్షల విలువైన పురుగు మందులను అధికారులు సీజ్ చేశారు. అధికారుల వెంట మండవల్లి ఏడీఏ జి.వెంకటమణి, ఏఓ జరీనా, ఏఈఓలు పవన్, అజయ్ ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

మండవల్లి: మండవల్లి సెంటర్‌లో సోమవారం రోడ్డు విస్తరణ పనులను సర్పంచ్ మెండా ఝాన్సీ పరిశీలించారు. ఎన్‌హెచ్ ఏఈ, వైఎస్సార్‌సీపీ నాయకుడు మెండా సురేష్, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్ స్ఫూర్తిని కొనసాగిద్దాం


వైఎస్సార్ భారీ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ


జాన్‌పేటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ


వైఎస్సార్ విగ్రహం వద్ద పులిహోర పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తిని కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా సంత మార్కెట్ వద్ద ఆయన విగ్రహం, ఆటపాక శివారు జాన్‌పేట చర్చి వద్ద విగ్రహాలకు సోమవారం నివాళులర్పించారు. డీఎన్నార్ మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ పేదల సంక్షేమానికి ప్రవేశ పెట్టిన పథకాలు నేటికీ ప్రజలు మరువలేదన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా కుమారుడు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరిన్ని పథకాలను కొనసాగించారన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్‌లా ఆలోచించిన నాయకుడు మరొకరు లేరన్నారు. బీవీ రావు మాట్లాడుతూ కార్యకర్తలందరికీ అండగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, వైస్ ఎంపీపీలు మహమ్మద్ జహీర్, కనక దుర్గారాణి, రాచూరి రాధ, నాయకులు చేటోయిన వీరరాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు, గోట్రూ ఏసుబాబు, బలే నాగరాజు, తిరుమాని రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు బాలమ్మ పాల్గొన్నారు.


ముదినేపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రశాంతంగా జయంతి వేడుక

మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్‌కు వ్యతిరేకంగా జనసేన నాయకుడు కొల్లి బాబీ కై కలూరులో పలు కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వైఎస్సార్ జయంతి నిర్వహించే సంత మార్కెట్ విగ్రహం వద్ద ఫ్లెక్సీ కట్టారు. జనసేన, టీడీపీ నాయకులు మార్కెట్ వద్దకు చేరుకున్నారు. దీంతో వివాదం జరిగే అవకాశం ఉందని సీఐ ఆకుల రఘు సిబ్బందితో ఉదయం భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. చివరకు జయంతి వేడుక ప్రశాంత వాతావరణంలో ముగియడంతో ఎటువంటి గొడవలు జరగలేదు.

మండవల్లిలో..

మండవల్లి: మండలంలోని లింగాలలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు నాయనబాబు, గాజులపాటి యశోధరావు, పెదసనగంటి కనకాచారి పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముదినేపల్లిలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకుడు నిమ్మగడ్డ భిక్షాలుతోపాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెయ్యేరు, చిగురుకోట, వైవాక, చేవూరుపాలెం, సింగరాయపాలెం,వడాలి గ్రామాల్లోని మహానేత వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ రాచూరి రాధ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు కోమటి విష్ణువర్ధన్, బత్తిన కిషోర్, అల్లాభక్షు, జాస్తి చంటి, సోమా సత్యనారాయణ, గంటా కోటేశ్వరరావు, గణేషుల సురేష్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి డీఎన్నార్ పరామర్శ

కైకలూరు: అస్వస్థతతో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న కలిదిండి మండలం పడమటిపాలెంకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు చిట్టూరి నాంచారయ్యను మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సోమవారం పరామర్శించారు. డీఎన్నార్‌తో పాటు నాయకులు నీలపాల వెంకటేశ్వరరావు, చిట్టూరి వెంకటేశ్వరరావు, పాము రవి కుమార్, వడుపు రామారావు, చిట్టూరి మురళీ కృష్ణ, మారుబోయిన విష్ణు, నల్లారి నరసింహారావు ఉన్నారు.


నాంచారయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మండవల్లి: మండలంలోని మండవల్లి అగ్రహారంలో సోమవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్‌డీపీ నాయకుడు సజ్జా బాబి ఆర్థిక సాయంతో నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో స్వామిదాసు, సత్యనారాయణ, జి.గణేష్, వి.శివయ్య, సి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదల గుండె చప్పుడు వైఎస్సార్



పామర్రులోని కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



గుడ్లవల్లేరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆయన అభిమానులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు.



వడ్లమన్నాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వల్లూరుపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గవాస్కర్‌రాజు, కార్యకర్తలు



వీరంకిలాకులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్



కళ్లంవారిపాలెంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి

పామర్రు: చరిత్ర మరువని సంక్షేమ సారథి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంతో పాటు నాలుగు రోడ్ల కూడలి వద్ద, చాట్లవానిపురం, పాల సేకరణ కేంద్రం వద్ద , యలమర్రు రోడ్డు వద్ద ఉన్న, మార్కెట్ యార్డులోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చెదరని చిరునవ్వే ఆయుధంగా పేదల పక్షాన పోరాడిన యోధుడు వైఎస్సార్ అని పేర్కొన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, కో–ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, రత్నకుమారి, మహేష్, ఉప సర్పంచ్ బాలవెంకటేశ్వరరెడ్డి, నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, అప్పిరెడ్డి, ఎస్.సుబ్రహ్మణ్యం, రాజు, ఎం.సుబ్రహ్మణ్యం, బుల్లిబాబు, నాని, హుస్సేన్, సింహా, సాంబిరెడ్డి పాల్గొన్నారు.

కొండిపర్రులో

గ్రామంలోని మందిరంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి నాయకులు ఏఎంసీ మాజీ చైర్మన్ మున్నంగి సత్యనారాయణరెడ్డి నివాళులర్పించారు. ఎంపీటీసీ తలారి మహేష్, నాయకులు సంజీవరెడ్డి, ఫణీందరరెడ్డి, మల్లేశ్వరరెడ్డి, త్రినాథ్, కోటిరెడ్డి, భాస్కరరావు, కాంతారెడ్డి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం వాడవాడలా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు, మామిడికోళ్ల, అంగలూరు, శేరీ కల్వపూడి వడ్లమన్నాడులో వైఎస్సార్ విగ్రహాలకు ఘన నివాళులర్పించారు. కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ పెన్నేరు ప్రభాకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు, శేషం గోపి, ఎంపీటీసీ సభ్యులు మండా దిలీప్‌కుమార్, పెనుమాల పూర్ణ కవిత, సర్పంచులు మేడేపల్లి రవికుమార్, కోటప్రోలు నాగు, నాయకులు ఆడపా గోపాలకృష్ణ, కొత్తూరి లక్ష్మీనారాయణ, వీరంకి శివ, పరిశిపోగు బాబ్జీయ్య, వెంకటేశ్వరరావు, పెనుమాల రంగారావు, నాని, షరీఫ్ జాల రాజేంద్రప్రసాద్, కొడాలి సుధాకర్ పాల్గొన్నారు.



నందివాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కూచిపూడిలో..

కూచిపూడి(మొవ్వ): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మొవ్వ మండలం కోసూరు, పెదసనగల్లు, భట్లపెనుమర్రు, కూచిపూడి, మొవ్వ తదితర గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. కూచిపూడిలో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో ఎన్ని అవాంతరాలు ఎదురైనా కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఎంపీపీ కొండేటి ఇందిర, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, సమ్మెట ఆంజనేయులు పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక 35వ వార్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద నాయకులు, అభిమానులు ఆయనకు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకుడు తులిమిల్లి యెషయ్య, ఆర్.నీలాకాంత్, కె.ఆంజనేయ ప్రసాద్, అల్లం రామ్మోహనరావు, చిన నారాయణరెడ్డి, రజక్ బాషా, మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాజీ, విష్ణు, ఏలేటి విలియం జోషి, జగన్, శ్రీనివాసరావు, లీషా పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల ఆదాము, మండల సచివాలయ కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కె.రంగారెడ్డి, కొండపల్లి కష్టారెడ్డి, కొండపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ తోటా నాగరాజు, సర్పంచ్ రత్నకుమారి, వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, నాయకులు నాగేశ్వరరావు, గొల్లపూడి చంద్రశేఖర్, చింతాడి నాగూర్, దుంపల శ్రీను, బొడ్డుపల్లి ఈశ్వర్ తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పెదపారుపూడిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్



మొవ్వ పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పీహెచ్‌సీలో పండ్ల పంపిణీ

మొవ్వ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, రొట్టెలను రోగులకు పంపిణీ చేశారు. సుమారు 80 మంది రోగులకు ఎంపీటీసీ సభ్యుడు దగాని బాబూజీ, నాయకులు దేవా భక్తునిరాము, దాసరి శ్రీనివాసరావు, కంభం దుర్గాప్రసాద్, అయ్యంకి జీవరత్నం, సీహెచ్ సుధాకర్ అందజేశారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: తోట్లవల్లూరుతోపాటు వల్లూరుపాలెం, భద్రిరాజుపాలెం, చాగంటిపాడు, కళ్లంవారిపాలెం, యాకమూరు, దేవరపల్లి తదితర గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో తోట్లవల్లూరు మార్కెట్ సెంటర్, దళితవాడ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు పెనుమత్స రాధిక, నందేటి గంగాభవాని, బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రమేష్, రాము, నాయకులు శ్రీనివాసరావు, రాజేంద్ర, గవాస్కర్‌రాజు, పీఎస్ కోటేశ్వరరావు, చింతా రాజా, రూబెన్, రామకృష్ణ, పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం , వీరంకిలాకు, పమిడిముక్కల్లో వైఎస్సార్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి, ఎంపీపీ కాసాని వేద సుప్రజతో కలిసి పూలమాలేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మాజీ ఎంపీపీ కొంతి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, నాయకులు పాల్గొన్నారు. ఐనపూరులో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: పెదపారుపూడి సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించి కేక్ కటింగ్ చేశారు. ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, సర్పంచ్‌లు అప్పికట్ల ఆశాజ్యోతి, పుణుకొల్లు శివరామప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆల రమేష్, జాజుల చిన్నారి, జాజుల నాగరాజు, నాలి రాఘు, పల్లా అరవింద్, ఎలిసి డేవిడ్‌రాజు, చిగురుపాటిశ్రీధర్, నమా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



మొవ్వలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్, నాయకులు



గుడివాడలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు, అభిమానులు



తోట్లవల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

రైతు సేవా కేంద్రం ప్రారంభం

తోట్లవల్లూరు: రైతు సేవా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకరరావు అన్నారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అన్ని సేవలను రైతు సేవా కేంద్రం ద్వారా అందించనున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు వీరపనేని శివరామ్, వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

పమిడిముక్కల: మంటాడ–లంకపల్లి ప్రధాన రహదారిపై కపిలేశ్వరపురం పరిధిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌లు నడుపుతున్న ఇరువురికి గాయాలవడంతో విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

పమిడిముక్కల: మండలంలోని గురజాడ డొంకరోడ్డులో పేకాట శిబిరంపై ఎస్‌ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం తెల్లవారుజామున పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.60,320, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు కోడెబోయిన నాగవెంకటప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. 12 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

ఫిజియోథెరపీతో మానసిక స్థైర్యం



ఫిజియోథెరపీపై తర్ఫీదు ఇస్తున్న డాక్టర్ కామరాజు

గుడివాడ టౌన్: దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయడం వలన వారు శారీరకంగా దృఢపడటంతోపాటు మానసిక స్థైర్యం పెంపొందుతుందని ఎంఈఓ విజయ్ అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలోని భవిత కేంద్రంలో సోమవారం దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులకు సమగ్ర శిక్ష కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో ఫిజియోథెరపీపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ పి.కామరాజు, రీసోర్స్ పర్సన్ నీలాంబ్రమ్, షేక్ ఫజిల్లా పాల్గొన్నారు.

పోరాట యోధుడు రాజేష్



వర్ధంతి సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

గుడివాడ టౌన్: సమస్యల పరిష్కారంలో అలుపెరుగని పోరాట యోధుడు మురాల రాజేష్ అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక శాఖ మాజీ జిల్లా అధ్యక్షుడు మురాల రాజేష్ వర్ధంతి సభ సోమవారం జరిగింది. తొలుత ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా చివరి క్షణం వరకు వ్యవసాయ కార్మికుల సమస్యలపై పోరాడారన్నారు. చిన్న వయసులోనే నాయకుడుగా ఎదిగిన రాజేష్ మృతి పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రఘు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, ఆర్‌సీపీ రెడ్డి, వై నరసింహరావు, కె. మేరమ్మ పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు ఘన నివాళి

పామర్రు: మండల కాంగ్రెస్ నాయకుడు, రాధా రంగా మిత్ర మండలి మాజీ కన్వీనర్ తాడిశెట్టి నాగేశ్వరరావు వర్ధంతి ని సోమవారం మిత్రమండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పేదలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. తొలుత నాగేశ్వరరావు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కంకిపాడు మండల వైస్ ఎంపీపీ ధూళిపూడి కృష్ణ కిషోర్, పాము యూత్ నేయకులు అల్లాడ రాజేష్, పూర్ణేష్, చక్రీకవల్లి నాయుడు, జస్వంత్ నాగ్ తదితరులు పాల్గొన్నారు.

కాపు సేవా సమితి నూతన కార్యవర్గం ఎంపిక



ఎంపికైన నూతన కార్యవర్గం

గుడివాడ టౌన్: గుడివాడ కాపు సేవా సమితి నూతన కార్యవర్గ ఎంపిక సోమవారం జరిగింది. స్థానిక కాపు కల్యాణ మండపంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎంపిక ఏకగ్రీవంగా జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్ఎస్ఎస్‌వీకే ప్రసాదు, కార్యదర్శిగా ఎ.మల్లేశ్వరరావు, కోశాధికారిగా సీహెచ్. వెంకట్రామారావు, ఉపాధ్యక్షులుగా ఎం.సత్యనారాయణ, ఎస్.పూర్ణచంద్రరావు, సాయిన గాంధి, అద్దేపల్లి పురుషోత్తం, సహాయ కార్యదర్శులుగా సీహెచ్. సుబ్రహ్మణ్యం , పి. నాగేశ్వరరావు, మెడికల్ కో–ఆర్డినేటర్‌గా జి. చంద్రశేఖరరావు ఎంపికైనట్లు కాపు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణ తెలిపారు.

మెగా లేబొరేటరీకి శంకుస్థాపన



మొవ్వ: మొవ్వ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించనున్న బ్లాక్ పబ్లిక్ హెల్త్ లేబొరేటరీ నిర్మాణ శంకుస్థాపన ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతుల మీదగా సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ కో–ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు, తహసీల్దార్ సీహెచ్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ చంద్రశేఖర్, డాక్టర్లు వేదరాజ్, భగవాన్, సీహెచ్ రాజేశ్వరి, నాయకులు రామలింగేశ్వరరావు, రత్నగిరి, కోటేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి



తోట్లవల్లూరు: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వీర్రాజుకు ఏఎస్ఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఆయన్ను ఏఎస్ఐగా ప్రమోట్ చేస్తూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వీర్రాజు ఏఎస్ఐగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎస్ఐ విశ్వనాథ్, పోలీసు సిబ్బంది అభినందించారు.